# దివ్యాంగులకు భరోసా సీఎం కేసీఆర్

- బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పింఛన్ రూ.4 వేలకు పెంపు
- విపక్షాల మాయమాటలు నమ్మొద్దు
- దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి


బ్రాహ్మణుల సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి, నవంబర్ 5 : బీఆర్ఎస్ పాలనలోనే దివ్యాంగులకు భరోసా లభించిందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండలోని లక్ష్మీగార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించిన దివ్యాంగుల ఆత్మీయ సమావేశానికి హాజరై మాట్లాడారు. భౌతికంగా దివ్యాంగులు కానీ మానసికంగా ధృఢత్వం కలిగినవారు అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు దివ్యాంగులకు కేవలం రూ.500 పింఛన్ కోసం 500 సార్లు తిరిగితే ..సగం నొక్కి మిగితావి మాత్రమే ఇచ్చేవారని అలాంటి దుర్మార్గపు నాయకుడు ఇప్పుడు మేక తోలు కప్పుకొని వస్తున్నాడని అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.దివ్యాంగులకు రూ.4 వేల పింఛన్ చేసిన సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులు బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చకిలం అనిల్‌కుమార్, ఆ సంఘం నిర్వాహకులు కందుల లక్ష్మయ్య, పెరిక శ్రీనివాసులు, అంజిరెడ్డి, గుండెబోయిన ఉపేందర్, గుర్రం నాగయ్య, చింత వెంకన్న పాల్గొన్నారు.


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న దివ్యాంగులు

### బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలో చినవెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం,బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ వేదికలో ఆయన హాజరై మాట్లాడారు. దేశంలోనే బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించిన మహోన్నత వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. ధూప,దీప నైవేద్య పథకం కింద అర్చకుల ఇచ్చి గౌరవ వేతనాన్ని రూ.10 వేలకు పెంచారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చకిలం అనిల్‌కుమార్, చకిలం వేణుగోపాల్‌రావు, బొల్ల వేణుగోపాల్ రావు, మంగళగిరి ఫణిఆచార్య పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిక

రామగిరి : నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని 41వ వార్డు ఇన్‌చార్జి యాట జయప్రదారెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు కంచనపల్లి రవీందర్ రావు, దండేపల్లి శంకర్, గడిపల్లి కోటి, దిలీప్ ఆధ్వర్యంలో 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కంచర్ల గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

# ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ.కర్ణన్
- నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన, ఉపసంహరణలో తప్పులు లేకుండా చూడాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.వీ కర్ణన్

నల్లగొండ, నవంబర్ 5 : ఎన్నికలలో నామినేషన్ల ప్రక్రియ, పరిశీలన, ఉపసంహరణ, తుది జాబితా ప్రకటన పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్, ఎన్నికల అధికారి ఆర్.వీ కర్ణన్ సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సిబ్బందికి నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, పోటీ చేస్తున్న అభ్యర్థుల తుది జాబితా తయారీ, పోస్టల్ బ్యాలెట్ అంశాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు అందిన నామినేషన్ పత్రాలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జాగ్రత్తగా ఈనెల 13న స్క్రూటినీ చేయాలన్నారు. పరిశీలన, ఉపసంహరణ అనంతరం తుది జాబితా విడుదల చేయాలన్నారు. అభ్యర్థులకు గుర్తుల కేటాయింపులో గుర్తింపు పొందిన పార్టీలు, రిజిస్ట్రార్ పార్టీలు, స్వతంత్ర్య అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం కేటాయించాలన్నారు. అభ్యర్థుల తుది జాబితా ఆధారంగానే బ్యాలెట్ పత్రాల ముద్రణ జరుగుతుందన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న పీఓపీఓ , ఓపీఓలకు ఈనెల 6, 7 తేదీల్లో జరుగనున్న రెండో విడుత శిక్షణలో ఫారం 12ను అందచేసి పూర్తిగా అన్ని వివరాలతో నింపిన వాటిని సేకరించాలన్నారు. మూడో విడుత శిక్షణలోకేంద్రంలోనే పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదు చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, నకిరేకల్ రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్ , అదనపు కలెక్టర్ రెవెన్యూ జె.శ్రీనివాస్, రిటర్నింగ్ అధికారులు రవి, శ్రీరాములు, చెన్నయ్య, దామోదర్‌రావు, నోడల్‌అధికారులు పాల్గొన్నారు.


హాజరైన అధికారులు

# అభివృద్ధిలో ఆదర్శం రెడ్డి కాలనీ

- సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి


రెడ్డికాలనీ గ్రామంలో వేసిన సీసీ రోడ్లు

నల్లగొండ రూరల్, నవంబర్ 5 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతితో గ్రామాల రూపు రేఖలు మారిపోయాయి. నల్లగొండ మండలం రెడ్డి కాలనీ ఒకప్పుడు చందనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఆవాస గ్రామంగా ఉండేది. పాలన సౌలభ్యం కోసం సీఎం కేసీఆర్ చిన్న పల్లెలను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడంతో రెడ్డి కాలనీ గ్రామ పంచాయతీగా ఏర్పాటైంది. గ్రామంలో 371 జనాభా 125 నివాసాలు ఉన్నాయి.

### గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులివే

ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటైన రెడ్డికాలనీని ప్రగతి పలుకరించడంతో ఆ ఊరెంతో మారిపోయింది. పల్లె ప్రగతిలో భాగంగా వైకుంఠ ధామం, సెగ్రిగేషన్ షెడ్డు, డంపింగ్ యార్డు, నర్సరీ, పల్లె ప్రకృతి, రోడ్డుకు ఇరువైపులా మొక్కల నాటింపుతో పచ్చదనంతో గ్రామం విరజిల్లుతున్నది.


గ్రామ పంచాయతీ భవనం

అలాగే గ్రామ పంచాయతీలో ఇంటి ఇంటికీ చెత్త సేకరణకు ట్రాక్టర్ ఏర్పాటు చేశారు. వీటితో పాటు పంచాయతీకి ప్రత్యేకంగా రూ.1.20 కోట్ల నిధులతో గ్రామం అభివృద్ధిలో పనులు చేపట్టారు. రూ.20 లక్షలతో పంచాయతీ నూతన భవన నిర్మాణం చేప ట్టడంతో పాటు రూ.కోటితో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. దాంతో గ్రా మంలో ఎక్కడ చూసినా సీసీ రోడ్ల నిర్మాణాలతో వీధులకు ఇరువైపులా మొక్కలతో ఆహ్లాద వాతావరణం నెలకొని ఉంది.

### దాత సహకారంతో ఫంక్షన్ హాల్ ఏర్పాటు

గ్రామంలో ప్రజల సౌకర్యార్థం గ్రామానికి చెందిన అనక విజయ్ భాస్కర్‌రెడ్డి తండ్రి సత్తిరెడ్డి జ్ఞాపకార్థం రూ.20 లక్షలతో ఫంక్షన్‌హాల్ ఏర్పాటు చేశారు. దీనిని త్వరలో ప్రారంభించనున్నారు

### పల్లె ప్రగతితో మా గ్రామ రూపు రేఖలు మారాయి



ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవతోనే రెడ్డి కాలనీ పంచాయతీని అభివృద్ధి చేశా. గ్రామంలో రూ. 1.20 కోట్ల నిధులు కేటాయించడంతో పూర్తి స్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాం. పంచాయతీ భవనం నిర్మించి అన్ని రకాల వసతులు కల్పించాం. ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతితో మా పల్లె రూపు రేఖలు మారాయి.

–ఎలుక శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్, రెడ్డికాలనీ

# ఆహ్లాదం..ఆనందం

- నల్లగొండలో ఆకట్టుకుంటున్న పార్కులు


నల్లగొండ సమీపంలోని చర్లపల్లి శివారులో ఏర్పాటు చేసిన కేసీఆర్ పార్క్

నీలగిరి,నవంబర్ 5 : అడుగడుగునా ఆకట్టుకునే నిర్మాణాలు.. మనసును కట్టి పడేసే విధంగా బొమ్మ లు, పర్యావరణ ప్రేమికులు, సందర్శకులను ఆహ్లాదాన్ని పంచుతున్నాయి నల్లగొండ పట్టణంలో పార్కులు. సీఎం కేసీఆర్ పాలనలో పల్లెలతో పాటు, పట్టణాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా నల్లగొండ పట్టణంలో పార్కులను అభివృద్ధి చేశారు. సీఎం కేసీఆర్ నల్లగొండను దత్తత తీసుకోవడంతో రూ.1,400 కోట్లతో అభివృద్ధి చేపట్టారు. అభివృద్ధి కోసం వచ్చిన నిధులతో కొంత భాగం పార్కులు అవసరమని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పట్టణ శివారులో చర్లపల్లి వద్ద సుమారు రూ.3 కోట్లతో నీలగిరి ఆక్సిజన్ పార్కులను ఏర్పాటు చేశారు. అలాగే గతంలో ఏర్పాటు చేసిన పార్కులను గత పాలకులు పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరాయి. దాంతో రూ.2 కోట్లతో రాజీవ్, రామ్‌నగర్ పార్కులను, వార్డుల్లో ఉన్న అంతర్గత పార్కులను కూడా ఆధునీకరించారు. పార్కుల్లో పిల్లలు ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన ఆట వస్తువులు, ప్రకృతి వనాలు, ఆట స్థలాలు, ఆరోగ్య ప్రదాయినీలుగా మారాయి. రామ్‌నగర్ పార్కులో ఏర్పాటు చేసిన ప్రత్యేక బోటింగ్ కూడా ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తుంది.

### కనువిందు చేస్తున్న బొమ్మలు

పార్కుల్లో ఏర్పాటు చేసిన బొమ్మలు కనువిందు చేస్తున్నాయి. సెలవు దినాల్లో ఉదయం, సాయంత్రం వేళలో తల్లిదండ్రులు పిల్లలతో అధిక సంఖ్యలో రావడానికి ఆసక్తి చూపుతున్నారు. పిల్లలు, పెద్దలు కూర్చోవడానికి రాతి బల్లలు, సహజత్వం ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన కట్టడాలు ఎంత గానో ఆకట్టుకుంటున్నాయి. పిల్లలను రమ్మని పిలిచేలా జంతువుల ఫొటోలు, చెట్లు చిన్నారులను అబ్బురప రుస్తున్నాయి.


కేసీఆర్ పార్క్‌లో ఆకట్టుకుంటున్న బొమ్మ



నల్లగొండ పట్టణంలోని రామ్‌నగర్ పార్క్ వ్యూ


విద్యానగర్ పార్క్‌లో ఏర్పాటు ఆట వస్తువులు